# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 356, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -29 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## పహల్గాం దాడి ఘటనపై గీత దాటొద్దు నేతలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలు




అతిథులను కాపాడటంలో విఫలమయ్యా..: జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా

పార్టీ అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది

దేశ ప్రతిష్టకు వ్యతిరేకంగా ఎవరూ ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదు

## పాక్‌కు దబిడి దిబిడే..!

- తాలిబాన్ నేతలతో భారత అధికారుల భేటీ!
- తాలిబన్ నేతలతో భారత ప్రత్యేక రాయబారి ఆనంద్ ప్రకాష్ సమావేశం




- ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి, రెండు దేశాల మధ్య ప్రజల రాకపోకలను సులభతరం చేయాలి
- వ్యాపారవేత్తలు, రోగులు, విద్యార్థులకు వీసా జారీ ప్రక్రియలను సులభతరం చేయాలి

## తెలంగాణలో స్మితా సబర్వాల్ సహా 20 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు




- తెలంగాణలో 20 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
- జీహెచ్ఎంసీ నూతన కమిషనర్‌గా ఆర్‌వీ కర్ణన్
- రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా స్మితా సభర్వాల్ బదిలీ




## హామీ నిలబెట్టుకున్నాం

### చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

చేపల వేట నిషేధ భృతిని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచిన కూటమి ప్రభుత్వం

# అక్కడి కంపెనీల సీఈవోలు తెలుగు వాళ్లే

## అమరావతి విట్ వర్సిటీలో అభివృద్ధి పనులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- స్టార్టప్‌ల కోసం 'వి-లాంచ్ ప్యాడ్ 2025'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి.
- గతంలో ఐటీని ప్రోత్సహించా, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీకి ప్రాధాన్యం
- మే 2న ప్రధాని మోదీ అమరావతికి రాక, రాజధాని పనులు పునఃప్రారంభం.
- విట్‌లో 95% ప్లేస్‌మెంట్లుబీ ఉద్యోగాలు ఇవ్వాలని విద్యార్థులకు సూచన.




అమరావతి: ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో భారతీయులు, ప్రత్యేకించి తెలుగువారు కీలక స్థానాల్లో రాణిస్తున్నారని, సిలికాన్ వ్యాలీ వంటి టెక్నాలజీ కేంద్రాల్లో అనేక ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా వ్యవహరిస్తూ అగ్రస్థానంలో నిలుస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయంలో నేడు జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా భారతీయులు,




ముఖ్యంగా తెలుగువారు తమ ప్రతిభతో ఉన్నత స్థానాల్లో ఉంటున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా విట్-ఏపీ క్యాంపస్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం, నూతన స్టార్టప్ ఆలోచనలకు ఊతమిచ్చేందుకు ఏర్పాటు చేసిన 'వి-లాంచ్ ప్యాడ్ 2025' మిగతా..2లో

## ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం



రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి ప్రధాని మోదీ ఈ నేపథ్యంలో ఎన్డీఏ నేతలతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ సభకు తరలి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదు

# గేమ్ చేంజర్ డీల్...

భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ యుద్ధ విమానాలకు ఒప్పందం

భారత్-ఫ్రాన్స్ మధ్య రూ.63,000 కోట్ల విలువైన రక్షణ ఒప్పందం

భారత నౌకాదళం కోసం 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలు

స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి కార్యకలాపాలు

### 37 నుంచి 65 నెలల్లో విమానాల డెలివరీ పూర్తి



ఢిల్లీ: భారత నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశగా కీలక ముందడుగు పడింది. ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు ఇరు దేశాల మధ్య సోమవారం మెగా ఒప్పందం కుదిరింది. సుమారు రూ.63,000 కోట్ల విలువైన ఈ ఒప్పందంపై భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, ఫ్రాన్స్ ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ కె. స్వామినాథన్ కూడా పాల్గొన్నారు. మిగతా..2లో

## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే

- నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు
- "గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది



నల్గొండ: కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. "గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను మిగతా..2లో



## రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ తదుపరి సీఎస్ రామకృష్ణారావు

- తెలంగాణ నూతన సీఎస్ గా కె. రామకృష్ణారావు
- సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రామకృష్ణారావు
- ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీఎస్ శాంతికుమారి మిగతా..2లో




## కిమ్ జాంగ్ ఉన్ కు థ్యాంక్స్ చెప్పిన పుతిన్

- ఉక్రెయిన్ తో యుద్ధం... రష్యాకు బలగాలను పంపిన కిమ్
- తొలిసారి అధికారికంగా స్పందించిన ఉత్తర కొరియా
- పరస్పర రక్షణ ఒప్పందంలో భాగంగానే మోహరింపు జరిగిందన్న కొరియా
- ఉత్తర కొరియా సైన్యం సేవలను కొనియాడిన పుతిన్

## విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే

- పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసింది
- రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదే
- ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది



ఎల్కతుర్తి: పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మిగతా..2లో

# సమాచారం ఇస్తే.. పట్టుకుని వదిలేసారు..



- తహసిల్దార్ నిర్వాకంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..
- నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ సిబ్బంది..
- సమాచారం ఇస్తే ట్రాక్టర్లు సీజ్ చేయకుండా వదిలేశారు..
- భారీ మొత్తంలో నగదు చేతులు మారినట్లు సమాచారం..
- రెవెన్యూ సిబ్బందిపై గ్రామాల ప్రజలు,రైతులు ఆగ్రహం.
- మట్టి తరలింపుతో కాలువ గట్లు బలహీన పడుతున్నాయి..

పొన్నూరు ఏప్రిల్ 28. జనం రిపోర్టర్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మైనింగ్, ఇసుక , బుసక ,మట్టి ,బియ్యం తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రులు ఎమ్మెల్యేలు తో పాటు స్వయాన ముఖ్యమంత్రి జిల్లా, మండల స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు రివ్యూ పెట్టి సమీక్షలు జరుపుతున్న ఆ దిశగా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో స్థానిక సంస్థలకు రావలసిన ఆదాయానికి భారీగా గండి పడుతుంది. దీంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. పొన్నూరు మండలంలో పెద్దపాలెం గ్రామ శివారు లో గత రెండు వారాల నుండి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న స్థానిక రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. మట్టి అక్రమంగా తవ్వి నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తున్నారని గ్రామ ప్రజలు స్థానిక తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి అక్రమంగా రవాణా జరుగుతుందని ఫోటోలు ,వీడియోలు తో సహా వివరాలు అందించిన నేపథ్యంలో మండల తహసిల్దార్ మట్టి తరలిస్తున్న స్థలానికి వీఆర్వోను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను పంపి మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను ,జెసిబిలు వీరే దగ్గరుండి పంపించి చేతులు దులుపుకున్నారు.



వీడియోలు ఫోటోలతో సహా పంపి చర్యలు తీసుకోమని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు, రైతులు ఆరోపించారు. మండల మెజిస్ట్రేట్ విస్తృత అధికారాలను వినియోగించి అక్రమంగా తరలిస్తున్న జెసిబి ,ట్రాక్టర్లను సీజ్ చేయకపోవడం ఆంతర్యం ఏమిటని ప్రజలు ఆరోపిస్తున్నారు.సమాచారం మేరకు మట్టి అక్రమ దారులు గుడి స్థలానికి తోలుతున్నామని బేరాలు పలుకుతున్న క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇష్టానుసారంగా మట్టి ని తరలించటం నిబంధనలకు విరుద్ధమని ఆరోపించారు. సమాచారం అందించిన వీఆర్వో ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మిన్న కుండిపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని మీడియా కు తెలిపారు. వందల ట్రాక్టర్లు మట్టి తరలిస్తూ పంట కాలువ గట్లు ను నాశనం చేస్తున్నారని రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో కాలువ గట్లు బలహీనపడి పంటలు ముంపుకు గురవుతాయని ఆరోపించారు. విరుద్ధంగా వ్యవహరిస్తున్న మట్టి మాఫియా పై స్థానిక అధికారులు చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మోదీతో రాజ్‌నాథ్ భేటీ..

## భారత సైన్యం, సరిహద్దు భద్రతపై చర్చ!

పహల్గాం దాడితో సరిహద్దుల్లో అలజడి వాతావరణం నెలకొంది

భారత్ వైపు నుంచి దాడి ఉండొచ్చన్న అంచనాలతో పాక్ ముందస్తు చర్యలు తీసుకుంటోంది.



ఢిల్లీ: పహల్గాం దాడితో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ప్రధాని మోదీతో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. ఇక.. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ కూడా పాల్గొన్నారు. మరోవైపు.. రక్షణ వ్యవహారాలపై మిగతా..2లో

## జిఎం కాలనీ సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు....

**ముఖ్య అతిథిగ జిఎం కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండబోయిన సదన్ కుమార్...**




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 28. జిఎం కాలనీ సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగ జిఎం కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండబోయిన సదన్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సదన్ కుమార్ మాట్లాడుతూ, వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఎంతోమందికి త్రాగునీటిని అందిస్తున్న రిటైర్డ్ కార్మికులకు అభినందనీయమని, మును ముందు రిటైర్డ్ కార్మికుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటూ ఇలాగే పలు స్వచ్ఛంద సంస్థలు ప్రజల దాహార్తి తీర్చడం కోసం ముందుకు రావాలని ఆయన అభిప్రాయపడ్డాడు. ఈ కార్యక్రమంలో గుండబోయిన వెంకన్న, ఆత్కూరి రాజయ్య, జూపాక రాజయ్య, మహమ్మద్, ఉంద్రాళ్ళ కొమురయ్య, సంఘ సమ్మయ్య, నగునూరి రాజయ్య, ఆయిల్ రాజలింగురయ్య, కుండీల రాజేశం, నీలి రాంబాబు, రాములు, వేల్పుల శంకర్, భోగ లక్ష్మయ్య, తడవని లక్ష్మయ్య, రిటైర్డ్ కార్మికులు, వ్యాపారవేత్తలు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## రాజవొమ్మంగి ఎస్ఐ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




రాజవొమ్మంగి,ఏప్రిల్ 28 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక అల్లూరి సెంటర్ బస్ స్టాండ్ వద్ద ఎస్ఐ ఇ నరసింహ మూర్తి అధ్యక్షతన సోమవారం ప్రయాణికుల దాహార్తి దృశ్యా చలివేంద్ర ఏర్పాటు చేశారు ఈ ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు,స్టేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## సింగిరెడ్డి రవి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ అనంత బాబు,మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి.




రాజవొమ్మంగి, ఏప్రిల్ 28 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ అన్నయ్య మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి రవి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ సందర్భంగా సోమవారం జడ్డంగి గ్రామానికి వెళ్లి రవి కుటుంబాన్ని ఎమ్మెల్సీ అనంతబాబు,మాజీ ఎమ్మెల్యే రంపచోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్.ధనలక్ష్మి లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మరణించడానికి గల సంగతులు వారిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల వైకాపా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ,వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి జాన్ బాబు,స్థానిక సర్పంచ్ కొంగర మురళి కృష్ణ,చీడి శివ,కనిగిరి వీరబాబు,కుశ రాజు,చింతలపూడి వెంకటరమణ,చంద్రుడు, ముసలయ్య,తుమ్మల వెంకట్రావు, రాజా,ప్రసాద్, దుర్గ బాబు,చిన్నబోయిన కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా యువజన పార్టీ కమిటీలోనార్పలకు చెందిన వ్యక్తులకు స్థానం





నార్పల ( జనం రిపోర్టర్ ) : వైసీపీ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా యువజన విభాగ కమిటీని నియమించారని జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో నార్పల మండలం నుండి అనంతపురం జిల్లా సెక్రటరీగా గవ్వల సాయి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సోహెల్ తన్వీర్ ను నియమించడమైనదని తెలిపారు. తమకు సముచిత స్థానం కల్పించినందు మాజీ శాసనసభ్యులు పార్టీ అధ్యక్షుడికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నార్పల సత్యనారాయణ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని సోహెల్ తన్వీర్, సాయికృష్ణ తెలిపారు.

# ఆర్డీవో కార్యాలయ గ్రీవెన్స్కు 12 అర్జీలు నమోదు



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డిఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి అధికారులచే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్ సోమవారం తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించుట జరిగినది అని ఈ కార్యక్రమానికి అది అర్జీలు వచ్చాయని తెలియజేసి వాటి వివరాలను తెలియజేశారు సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు 1. భట్టిప్రోలు మండలం పెద్దపులివారు గ్రామకాపరస్తులైన ఆదిన బసవ పున్నయ్య తండ్రి పెద్ద కోటేశ్వరరావు అనువారికి సర్వే నెంబరు 172 నందు రెండు ఎకరాల మూడు సెంట్లు పట్టా భూమి కలదని సదరు భూమిని 22(%ఖ%) లిస్టు నుంచి తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. భట్టిప్రోలు మండలం అల్లపర్రు గ్రామ కాపరస్తులైన దేవా భక్తుని రమాదేవి భర్త బాబా ఈశ్వర్ దత్ అని వారికి అల్లపర్రు గ్రామ రెవెన్యూ ఏరియాలో సర్వే నెంబరు 296/1%ూా% -1.77 సెంట్లు భూమి కలదని సదరు భూమిని 22(%ఖ) శ్రీఅర్% నుండి తొలగించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 3. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అయిన గుమ్మడి సాంబశివరావు అనువారు రేపల్లె మండలం రావి అనంతవరం గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి టెంపుల్ కి చెందిన 14 సెంట్లు భూమిని ఆక్రమణ జరిగిందని సదరు ఆక్రమణలను తొలగించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 4. నిజాంపట్నం మండలం ప్రగ్నం గ్రామ కాపరస్తులైన లంకోజు నాంచారయ్య తండ్రి లంకోజి రాఘవరావు అనువారు ప్రజ్ఞ రెవిన్యూ నందు సర్వే నెంబరు 138 నందు 18 సెంట్లు భూమికి పట్టా ఇచ్చి ఉన్నారని సదరు భూమి నందు ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 5. కొల్లూరు మండలం పోతార్లంక గ్రామ శివారు తడికలపూడి గ్రామం కాప్రస్థులైన ఆలూరు మల్లేశ్వరి అనువారు తడి కలపూడి గ్రామం నందు రెండు సెంట్లు ఇంటిని వేసినా స్థలము కలదని వేసిన స్థలమును వేరొకరు ఆక్రమించుకొని ఉన్నారని సదరు ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 6. రేపల్లె మున్సిపాలిటీ నుండి బొలిశెట్టి వెంకట నాగ సురేష్ అని వారు రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా తన స్థలము నకు రావలసిన నష్టపరిహారము మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 7. రేపల్లె మండలం పిరాట్లంక గ్రామ ప్రజలు వారి స్వాధీన అనుభవంలో గల స్మశాన భూమిని వేరొకరు ఆక్రమించుకొని ఉన్నారని సదురు ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 8. చెరుకుపల్లి మండలం కనగాల గ్రామ కాపరస్తులైన ధూపం సామ్రాజ్యం అనువారు తనకు చెందిన ఒకటిన్నర సెంట్లు ఇంటిని వేసిన స్థలమును ఆక్రమణ జరిగినదని సదరు ఆక్రమణలు తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 9. నిజాంపట్నం మండలం పల్లపట్ల గ్రామస్తులైన హనీఫ్ బేగ్ అనువారు పల్లపట్ల గ్రామం నందు 26 సెంట్లు మాగాణి భూమి కలగని సదరు భూమికి సర్వే చేసి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 10. గోరికపూడి విద్యాప్రసాద్ అను వారు కొల్లూరు మండల పరిధిలోని అనుమతి లేకుండా ఇటుక రాయి తయారు చేసే బట్టీలు గూర్చి తగు చర్య తీసుకోమని మరియు అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణాపై చర్యలు తీసుకోమని కోరుతూ ఒక అర్జీలు మరియు భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లకు ఇరువైపులా అనధికారికంగా నిర్మించిన షాపులు తొలగించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 3మొత్తం 12 అర్జీలు వచ్చినవని తెలియపరచడమైనది తెలియజేశారు వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు పంపి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమాలు డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : ఎన్టీఆర్ నగర్ (జగన్ కాలనీలో) వేసవిలో అందరికీ మంచినీళ్లు అందించాలని,వీధిలైట్లు ఏర్పాటు చేయాలని,ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ రేపల్లె మున్సిపల్ కమీషనర్ కె.సాంబశివరావు గారికి యన్టిఆర్ నగర్ (జగనన్న కాలనీ)అభివృద్ధి కమిటీగా గ్రీవెన్స్ నందు వినతిపత్రం అందజేయడం జరిగింది...లి ఈ సందర్భంగా యన్టిఆర్ నగర్ (జగనన్న కాలనీ) అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు,సిపిఎం రేపల్లె పట్టణకార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో సుమారు 1100 మంది ఇళ్ళు నిర్మాణం పూర్తిచేసుకూని నివాసం ఉంటున్నారు,చాలా వీధిలైట్స్ వెలగటం లేదు, పూర్తిస్థాయిలో వీధిలైట్లు అన్నీ వెలగేలాగా పాడైపోయిన వీధిలైట్లు స్థానంలో క్రొత్త లైట్లు ఏర్పాటుచేయాలి.వేసవికాలం కావున మున్సిపల్ మంచినీటి వాటర్ ట్యాంకర్స్ ద్వారా నివాసం ఉంటున్న అందరికీ మంచినీరు అందించాలని.పిఎంవై యన్టిఆర్ నగర్ అని నామకరణం చేసినట్లు గుర్తింపు ఉండేలాగా అడ్రస్సుల్లో మార్పు చేయాలి,నిర్మాణం పూర్తి అయి నివాసం ఉంటున్న అందరి ఇళ్ళకి డోర్ నెంబరు కేటాయించి,మున్సిపల్ పన్ను వేసి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఇ కార్యక్రమంలో యన్టిఆర్ నగర్ (జగనన్న కాలనీ) అభివృద్ధి కమిటీ కన్వీనర్ వి.దనమ్మ,కో-కన్వీనర్ కె.రవికుమార్, సహాయకార్యదర్శి కె.నాంచారమ్మ,నాయకులు కే.అశ్విరాధం, డి.ఆగస్టిన్ తదితరులు పాల్గొన్నారు...

## వైసీపి జిల్లా యువజన విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జెల్లీ గోపి యాదవ్



శింగనమల ( జనం రిపోర్టర్ ) : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా శింగనమల నియోజవర్గం కేంద్రానికి చెందిన జెల్లీ గోపి యాదవ్ సోమవారం నియమితులయ్యారు. తమను నమ్మి సముచిత స్థానం కల్పించిన పార్టీ అధిష్టానానికి, అనంతపురం జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు అనంత వెంకట్రామిరెడ్డికి, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ కి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చంద్రశేఖర్ కి, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నార్పల సత్యనారాయణ రెడ్డి కి, తరిమెల వంశీ, గోకుల్ రెడ్డి, వైసీపీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలను తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలోని గ్రంథాలయం శాఖనందు విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని కే జీవన ఆధ్వరంలో సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనం, పజిల్స్,నీతి కథలు తదితర అంశాల గురించి బోధింప చేశారు. ఈ సమ్మర్ క్యాంపును విద్యార్థులు వినియోగించుకోవాలని గ్రంథాలయాధికారిని కే జీవన కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ప్రసాదు, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

## మే 7న తేదీన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నోపల్లిలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడ ప్రతిని విడుదల చేసిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పోస్టర్ విడుదల చేసిన తెలంగాణ రాష్ట్రం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోస్టర్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వికారాబాద్ లోని ఎం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం లో దళిత సంఘాల నేతలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్ విడుదల చేసిన ప్రసాద్ కుమార్ గారు, మహేందర్ రెడ్డి రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన దళిత సంఘాల నేతలు వికారాబాద్ జిల్లా పరిధిలోని వివిధ మండలాల యువజన సంఘాల నాయకులు అందరు హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టాపక కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని స్పీకర్ అన్నారు. పోస్టర్ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని వివిధ మండలాల యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చీరాల మున్సిపల్ కమిషనర్ ను కలిసిన షేక్. కాలేషా..



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈరోజు చీరాల మున్సిపల్ కమిషనర్ సయ్యద్. అబ్దుల్ రషీద్ గారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషావివరాలలోకి వెళితే..చీరాల మునిసిపాలిటీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ లలో దివ్యాంగుల రిజర్వేషన్ అమలుపరచడం లేదని తేదీ.21.04.2025 న జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన కలెక్టర్ గారు వెంటనే చర్యలు తీసుకోమని చీరాల మున్సిపల్ కమిషనర్ గారిని ఆదేశించారు. స్పందించిన చీరాల మున్సిపల్ కార్యాలయం వారు తేదీ.26.04.2025 న ఆర్. ఓ. సి. నెం:1255/2025/ఏ 1. బి. పి. టి.202504216030 ప్రకారం ఒక ఎండార్స్మెంట్ కాపీని పంపడం జరిగింది నూతనముగా నిర్మించిన కాంప్లెక్స్ నందు దివ్యాంగులకు 5% మరియు అద్దెలో 50% రాయితీ తో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో రూములను కేటాయిస్తామని తెలపడం జరిగింది మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో వారు ఇచ్చిన ఎండాస్పెండ్ కాపీ మీద తమరు ఏ విధంగా సంతకం చేసారో దానికి సంబంధించిన విషయాలన్నిటిని మరొకసారి పునః పరిశీలించాలని జీ.వో. ఎం.ఎస్ నెంబర్. 63 ప్రకారం 1996 లోనే ప్రభుత్వం జీ.వో.లను విడుదల చేస్తే ఇప్పటివరకు అమలుపరచకపోగా ఇప్పుడు కొత్తగా కట్టే షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులు ఇస్తాము అని చెప్పటం దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగుల హక్కుల ఉల్లంఘనే వెంటనే దీని మీద స్పందించి అర్హులైన దివ్యాంగులకు షాపులను కేటాయించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగల్. సాలెహా, వెంకటేశ్వర్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## వంగూరి మురళీకృష్ణ గారి జయంతి సందర్భంగా సేవా కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈ రోజు నెల్లూరు వాస్తవ్యులు, కీర్తి శేషులు స్వర్గీయ శ్రీ వంగూరి మురళీకృష్ణ (సాయి) గారి జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని, వారి జ్ఞాపకార్థం వారితోడుడు శ్రీమతి వంగూరి విమలా కుమారి గారు మరియు కుమారుడు శ్రీ జగదీష్ బాబు గారు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పుణ్యకార్యాన్ని హెూప్స్ ఫౌండేషన్ మరియు అమ్మ దీవెన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ ప్రాంతంలో తిరుగుతూ జీవనం సాగిస్తున్న నిరుపేదలకు సాదరంగా అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా మానవత్వం గొప్పదనాన్ని మరోసారి మనసుని తాకేలా గుర్తు చేశారు. తమ ప్రియతమ వ్యక్తి జ్ఞాపకాన్ని సజీవంగా ఉంచుకుంటూ, అవసరమైనవారికి సహాయం చేయడంలో వంగూరి కుటుంబ సభ్యులు చూపించిన ఈ మానవీయత స్ఫూర్తిదాయకం. సేవ ద్వారా స్వర్గీయ మురళీకృష్ణ గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఈ అనుభూతిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అనుసరించాలని ఆకాంక్షిస్తున్నాము.

## ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరించండి

### ఆర్ డి టి సంస్థను పరిరక్షించుకుందాం

### దఫేదార్ చిన్నప్పయాదవ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు




శింగనమల ( జనం రిపోర్టర్ ) : రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అనంతపురంలో ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ 1969 లో ఆర్డిటి సంస్థను స్థాపించారు, నాటినుండి పేదరిక నిర్మూలన కోసం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం విద్య, వైద్యం, వ్యవసాయం, పేదలందరికీ సులువు తరం కోసం నిరంతరం శ్రమించిన మహెూన్నతుడు ఆర్ డి టి సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్, ఇలాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ రిజిస్ట్రేషన్ ని లిపివేయడం బాధాకరమని, ఎఫ్ సి ఆర్ ఏ ను తక్షణమే కేంద్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శింగనమల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుడి. చిన్నప్ప యాదవ్ హాజరై మాట్లాడారు,




స్పెయిన్ దేశంలో పుట్టి ఆర్మీలో సైనికునిగా పనిచేసే తెలుగు గడ్డ పై కాలమోపి అనంతపురం జిల్లా వెనుకబడిన ప్రాంతమని గుర్తించి గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని గ్రామాల అభివృద్ధి కోసం, విద్యా వైద్యం వ్యవసాయం, త్రాగునీరు, కోసం నిరంతరం శ్రమించి ప్రభుత్వం కంటే మిన్నగా పేదలకు అండదండగా నిలిచిన మహెూన్నతుడని కొనియాడారు. జిల్లాలో 8112 స్వయం సహాయక మహిళా సంఘాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారన్నారు, కులాలకు, మతాలకు, రాజకీయాలకు, అతీతంగా అభివృద్ధి చేసిన మహనీయుడని, జిల్లా వ్యాప్తంగా 1433 విద్యాలయాలు నిర్మించి పేద విద్యార్థులకు విద్యనందించాడని,28011 ప్రాజెక్టు గ్రామాల్లో ఆర్డిటి సంస్థను అభివృద్ధి చేశారన్నారు, కన్న తల్లి లాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయడం సమంజసం కాదని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, చేనేత మధు ,చికెన్ భాష ,రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బయన్న చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునుస్వామి, సిపిఐ నాయకులు నారప్ప, రామ సుబ్బారెడ్డి, నాగబయన్న, ప్రభాకర, నారాయణస్వామి, జయరాం నాయక్, సూర్యనారాయణ,విజయ్, రామాంజనేయులు, ఆదెన్న, చిదంబరప్ప, రమణయ్య, మసూద్ వలి,రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కందనెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పెద్దముల్ ( జనం రిపోర్టర్ ) : తాండూర్ నియోజకవర్గం లోని పెద్దముల్ మండలం కందనెల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్




కుమార్. చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మండల వివిధ పార్టీ నాయకులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల పనిలో అంతరాయం..!!

**నీ పొలంలో పని చేయాలా వద్దా నా ఇష్టం వచ్చినట్టే చేయిస్తాను అంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు..!! ప్రభుత్వం ఇచ్చేది ఒక పని పక్కనపెట్టి ఇండస్టెంట్కు నచ్చిన పని చేపిస్తుండు.!!**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నవాబుపేట మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని కూలీల చేస్తున్న పనిని పక్కనపెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ నచ్చిన విధంగానే చేయాలని కూలీలను ఇబ్బంది పెడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు.సందర్భంగా నేను చెప్పిందే చేయాలి అంటున్నా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు. ఎవరికి చెప్పుకున్నా నాకు ఎలాంటి అభ్యంతరం లేదంటున్న నరసింహులు. లింగంపల్లి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన భూములు లెవెల్ చేసే పనిని గుంతలు ఉన్నచోట మట్టిని పొయ్యాలి కానీ ఫీల్డ్ అసిస్టెంట్ మాత్రం అక్కడే పక్కపంటి కట్టలుగా పోపిస్తున్నాడు. ఎందుకు పోపిస్తున్నావని రైతులు అడిగితే నేను చెప్పినట్టు చేయాలి లేదా మీ పొలంలో పనిచేయమంటూ



వెళ్ళిపోతామంటూ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో భూమి లేవాలి చేయాలని మండల అధికారులు చెప్పిన పనిని పక్కనపెట్టి ఆయనకు తోచినట్టుగా కూలీలను ఇబ్బందులు పెడుతున్నాడు భూమి రైతులను మాత్రమే మీ భూమిలో పని చేయాలంటే నేను చెప్పేది వినాలి లేదంటే చేపియ్యను మీరు ఎవరికీ చెపుతారు చెప్పుకోండి మీ ఇష్టం అనే డామినేట్ చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు గ్రామాలలో ఉపాధి హామీ పనిలో ఏ పని చేయాలన్నా మండల అధికారి ఏపిఓ చెప్పిన పనిని చేయాలని ఆదేశాలు జారీ చేసిన మండల అధికారి ఏపీవో లక్ష్మీదేవి ఆదేశాలను తుంగలో తొక్కుతున్న పీల్ అసిస్టెంట్ నర్సింలు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామ ప్రజల్లో ఉన్న రైతుల ఆదేశాల మేరకు భూమి లెవెల్ చేయించే విధంగా ఉపాధి ఆమె కూలీల మేరకు ఆదేశాలను ఇచ్చిన మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లు చెప్పిన పనిని తుంగలో తగ్గి వారికి నచ్చిన విధంగానే చేస్తున్నారని గ్రామంలోని రైతుల ఆవేదన తొక్కుతున్నారని లింగంపల్లి గ్రామానికి చెందిన గొల్ల సత్యమ్మ పేర్కొన్నారు. లింగంపల్లి గ్రామంలోని రైతులు భూములలో ఉపాధి హామీ కూలీల చే రైతులకు ఇబ్బందులేకుండా కాలువలు, భూమి లేవలో, కట్టలు పని చేస్తున్న అధికారులు కానీ ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రం కూలీలను ముప్పు తిప్పలు పెడుతూ వారికి నచ్చే విధంగానే పనిచేస్తున్నారూ. గ్రామాలలో ఉపాధి హామీ పనులు ఏ పని చేసిన రైతులను అడిగి వారి ఇచ్చిన ఆదేశాల మేరకు వారి పొలంలో పని చేయాలి కానీ ఈ లింగంపల్లి గ్రామంలో మాత్రం ఫీల్డ్ అసిస్టెంట్ నచ్చిన పని చేయిస్తున్నారని కూలీలు ఆవేదన చేస్తున్నారు. ఎరగని ఆదేశాల మేరకు గొల్ల సత్తమ్మకు ఇంటిలో మగ పిల్లలు ఎవరూ లేరు ఆమె పిల్ల అసిస్టెంట్ను బ్రతిమిలాడి మాభూమి గుంతలో ఉంది గత అనుభవి పూర్తిగా లేవని చేయాలని కోరడమైనది సరి చేయిస్తానని ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలను తీసుకువెళ్లి ఎక్కడ గుంతలో దేవి అక్కడే వరాల పైన కట్టలుగా వేసి కుప్పలుగా పోసి అక్కడి మను అక్కడే పోశారు. గ్రామానికి చెందిన సత్యమ్మ వెళ్లి అడగగా నువ్వు చెప్పిన చేయడానికి నేను లేను కూలీలు నా వాళ్ళు నేను నా ఇష్టం వచ్చినట్టు పని చేయిస్తాను నీకు కావాలా వద్దా లేదంటే మళ్లీ నీ పొలంలో రాము ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని ఆమెతో మాట్లాడారు ఈ సత్యమ్మ పెద్దమనిషి కాబట్టి ఆమె కాళ్ళు మొక్కుతా కొంచెం నా భూమిలో పని మంచిగా చేయించు అని ప్రాధేయపడుతూ న్నా అమాయకురాలు అయినటువంటి సత్తెమ్మకు ఆరుగురు కుమార్తెలను జన్మనిచ్చారు. ఆఖరి కుమార్తె అయినటువంటి అలవేలు భూమిని ఉపాధి హామీ కూలీల వద్ద పని చేయించాలని ఆదేశాలు కోరిన అలివేలును ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు పొలాన్ని తుంగలో తొక్కినట్టు తొక్కినారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నేను చెప్పింది ఒక పని చేసింది ఒక పని అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ఉన్న రెండు ఎకరాల పొలంలో నన్ను నా భూమిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె అధికారులను పోసిన మట్టిని కట్టలేక కాకుండా గుంతలు ఉన్నదాన్ని ఆ మట్టిని పోయాలని సత్యమ్మ అధికారులను కోరుకున్నారు.

## : పెద్దపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్లో వ్యక్తి దారుణ హత్య....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 29. పట్టపగలే మార్కెట్లో అందరూ చూస్తుండగానే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి మరో వ్యక్తిని అతి కిరాతకంగా పొడిచి చంపడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. సోమవారం మధ్యాహ్నం వ్యవసాయ మార్కెట్లో ఈ ఘటన చోటు చేసుకుంది పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పొలం కుమార్ ను, ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో మెడపై పొడిచి దారుణంగా హత్య చేశాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడి తో పాటు ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. హత్యకు గల పూర్తి కారణాలు తెలియా ల్సి ఉంది. వివాహేతర సంబంధమే హత్యకు కారణమని భావిస్తున్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పెద్దముల్ ( జనం రిపోర్టర్ ) : పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ల తో కలసి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, లాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్ ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు పనులను త్వరితగతిన చేపట్టాలని అదేవిధంగా ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలు, గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవాల వివరాలపై ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఏవైనా మందుల లోటు ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అవసరమైన మందులను సరఫరా చేయిస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్దేముల్ బి సి బాలుర వసతి గృహాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో తహసిల్దార్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, డాక్టర్ శ్వేత,, ఎంపిడిఓ ల తో పాటు ఇతర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేదాకా పోరాటం ఆగదు.....

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేతనాల పెంపుకై వెంటనే చర్యలు తీసుకోవాలి....**



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 29. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 8వ. కాలనీలోని సిఐటియు కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగింది. అనంతరం అర్జీ టు పర్సనల్ ఆఫీసర్ అనిల్ కుమార్ కి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వేతనాలు పెంచాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఉల్లి మొగిలి, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకలరమేష్, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కెవిశ్వనాథ్, టిసికెఎస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుంది. కోల్ ఇండియా ఒప్పందాల సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తుంది. గతసమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదు. ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది.దానిలో భాగంగా ఈ నెల 30వ. తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష మహా ధర్నా చేపట్టాలని నిర్ణయించింది. మే డే రోజున వేతనాలు పెంచుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈనెల 30న జరిగే నిరసన దీక్ష మహాధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ముష్కి రామస్వామి, దాముక లచ్చన్న, రవి నాని పాల్గొన్నారు.

## మే 1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ....

**సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు పూర్తిగా ఉచితం....**

**జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ....**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...**



రామగుండం:ఏప్రిల్ 28. ( జనం రిపోర్టర్ ) : పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని , సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం, క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు.సమ్మర్ లో జరిగే సమ్మర్ క్యాంపు ను 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అలవాల తపస్వి బాలిక చికిత్స కు

## ఆయుర్వేద వైద్యులు జమలాఖాన్ 10,000 ఆర్థికసాయం



యటపాక.. ( జనం రిపోర్టర్ ) : చింతూరు డివిజన్ యటపాక మండలం కేంద్రంలో అలవాల అంబేద్కర్ అనే వ్యక్తి పాలిటెక్నిక్ కళాశాలలో రోజువారి అటెండర్ గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో గత సంవత్సరం 2024 డిసెంబర్ 21 తేదీన మణుగూరులో తన కుమార్తె అలవాల తపస్వి 12 సం.ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదం సంభవించడంతో కూతురు మెదడులో రక్తం గడ్డ కట్టడం జరిగింది. విజయవాడ రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో అప్పటినుండి చికిత్సలు చేస్తూ మందులు వాడుతున్నారు. సుమారుగా ఇప్పటివరకు నాలుగు లక్షల వరకు తనకు తాహతుకు మించి కూతురు కొరకు ఖర్చు చేయడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నది నేపథ్యంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిట్ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ను సోమవారం వెళ్లి బాధితులు తమ ఇబ్బందులను ఆయన ముందు ఉంచగా తన సహాయంగా పదివేల రూపాయలను బాధితులైన అలవాల అంబేద్కర్ కు అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడంతో పాటు ధైర్యాన్ని కూడా చెప్పి జీవితంపై మంచి ఓదార్పును ఇవ్వాలని కష్టాల్లో ఉన్నవారికి తమకున్న దాని నుండి ఎంతో కొంత సహాయం చేసి కూలిపోతున్న కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా జమాల్ ఖాన్ తెలిపారు.

## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ డి.వేణు....

## ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: ఏప్రిల్ 28.ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అన్నారు. శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పులపల్లి గ్రామానికి చెందిన



కనకయ్య తనకు సర్వే నెంబర్ 778 లో 30 గుంటలు,779 లో 30 గుంటల భూమి ఉందని, భూ భారతి ద్వారా పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన డి.నరేందర్ తమ అమ్మగారికి ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 76 ప్రకారం సర్వే నెంబర్ 68 లో 125 చదరపు గజాల భూమి వచ్చిందని, తమ అమ్మ 2020 అక్టోబర్ 18న మరణించారని, ఆ భూమిని అమ్మ వారసులైన తమ పేరు మీద మార్చాలని కోరుతూ, దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ప్రపంచ దేశాలలో

## అమరావతి పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది..

**గత రాక్షస పాలకుల చరలోనుంచి అమరావతి పురోగతి స్వేచ్ఛ రూపు దాల్చుకోవడానికి ఇంకా మూడు రోజులు మాత్రమే ఉంది.. మే 2 ప్రధానమంత్రి అమరావతి పర్యటనను జయప్రదం చేద్దాం. ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 28 ( జనం రిపోర్టర్ ) : మే 2 భారత దేశ ప్రధానమంత్రి మోడీ పర్యటనను దిగ్విజయవంతం చేయాలనీ కోరుతూ నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు ఏపీ స్టేట్ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారురాజు , నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రమణ్యం బోస్ , క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, కూటమి నేతలు, అధికారులతో నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో జగన్ రెడ్డి కక్షపూరితంగా అమరావతిని భ్రమరావతిగా సృష్టించి మూడు ముక్కలాటతో రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకున్నాడు. సంపద సృష్టించలేని జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో



రాష్ట్రాన్ని భ్రస్టు పట్టించాడు. మే 2 వ తారీఖున భాతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన కళ్యాణ్ అమరావతి అభివృద్ధి పనులకు తిరిగి పునః ప్రారంభం చేయనున్నారు. ఇది చాలా సంతోషదాయకమైన వార్త యావత్ ఆంధ్ర ప్రజానీకం దేశ విదేశాలలో ఉన్న ఆంధ్రులు ఈ శుభ ఘడియ కోసం ఎదురు చూస్తున్నారు. నందిగామ నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలి అమరావతి వెళ్దాం అమరావతి అభివృద్ధి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు.

## పల్నాడులో మేజిక్

## రాజాకు ఘన సన్మానం, అరుదైన గౌరవం....





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 29. 'ఖని' కళాకారుడు మేజిక్ రాజాకు ఆంధ్రప్రదేశ్ లో అరుదైన గౌరవం దక్కింది. పల్నాడు జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్ లో ఆదివారం జరిగిన పల్నాడు మేజిక్ ఫెస్టివల్ -2025 కు రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించి తన సమయస్ఫూర్తి, ఛలోక్తులతో కార్యక్రమాన్ని ఆద్యంతం రక్తి కట్టించి సభికుల అభినందనలందుకున్నారు. అలాగే కరీంనగర్ కు చెందిన మెజీషియన్ నరేన్ లెక్చర్ కమ్ డెమానిస్ట్రేషన్ సీనియర్ల ప్రశంసలందుకుంది. కాగా రాజా, నరేన్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యతిరాజ్ ను అతిథులు, నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, ఫోటోతో కూడిన జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, అసోసియేషన్ వ్యవస్థాపకులు జేవిఆర్, అధ్యక్షులు వై.బాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు, కోశాధికారి పి.నాగేంద్ర ప్రసాద్, సీనియర్ మెజీషియన్లు డాక్టర్ బోస్, డాక్టర్ ఎస్. మనోహర్ రావు, డాక్టర్ ఆర్యల్, ఆలీ, ప్రదీప్ రంగ్రేజ్, రఘు బాబు, సామల వేణు, శ్యామ్, క్రాంతికార్, కేబీ విరాట్ వాలా, గౌస్, కే.విజయ్ కుమార్, టైగర్ మహ్మద్, ఎన్ఆర్ కరెంట్, మధుబాలతో పాటు ఖని కళాకారులు మేజిక్ హరి, చంద్రపాల్, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి సుమారు మూడు వందల మంది ఇంద్రజాలికులు పాల్గొన్నారు. కాగా మేజిక్ రాజాకు ఈ అరుదైన గౌరవం దక్కడంపట్ల స్థానిక కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఆర్డిటి సంస్థకు

## ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరించండి




శింగనమల ( జనం రిపోర్టర్ ) : రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో పేదల అభ్యున్నతికి, పేద విద్యార్థులను చదివించడంలోనూ, నిరుపేదలకు ఇళ్లను నిర్మించడంలోనూ ఆర్ డి టి సంస్థ ఎంతగానో తోడ్పడుతూ ఉంది. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ రిజిస్ట్రేషన్ నిలిపివేయడం బాధాకరమని, ఎఫ్ సి ఆర్ ఏ ను తక్షణమే కేంద్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శింగనమల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ముందు సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వ్యవస్థాపకులు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ 1969 లో అనంతపురంలో ఆర్డిటి సంస్థను స్థాపించారని, నాటి నుండి పేదరిక నిర్మూలన కోసం, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, విద్య, వైద్యం, వ్యవసాయం, పేదలందరికీ సులభతరం కోసం నిరంతరం శ్రమించిన ఆర్ డి టి సంస్థ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. చిన్నప్ప యాదవ్ హాజరయ్యారు. స్పెయిన్ దేశంలో పుట్టి ఆర్మీలో సైనికునిగా పనిచేసే తెలుగు గడ్డ పై కాలుమోపి అనంతపురం జిల్లా వెనుకబడిన ప్రాంతమని గుర్తించి గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని గ్రామాల అభివృద్ధి కోసం, విద్యా వైద్యం వ్యవసాయం, త్రాగునీరు, కోసం నిరంతరం శ్రమించి ప్రభుత్వం కంటే మిన్నగా పేదలకు అండదండగా నిలిచిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ మహోన్నతుడని కొనియాడారు. జిల్లాలో 8112 స్వయం సహాయక మహిళా సంఘాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారని, కులాలకు, మతాలకు, రాజకీయాలకు, అతీతంగా అభివృద్ధి చేసిన సంస్థ ఆర్డిటి సంస్థయని, జిల్లా వ్యాప్తంగా 1433 విద్యాలయాలు నిర్మించి, పేద విద్యార్థులకు విద్యనందించాడని, 28011 ప్రాజెక్టు గ్రామాల్లో ఆర్డిటి సంస్థను ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అభివృద్ధి చేశారన్నారు. కన్న తల్లి లాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయడం సమంజసం కాదని, తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని దఫేదార్ చిన్నప్ప యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు చేనేత మధు, చికెన్ భాష, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బయన్న చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునుస్వామి, సిపిఐ నాయకులు నారప్ప, రామ సుబ్బారెడ్డి, నాగబయన్న, ప్రభాకర, నారాయణస్వామి, జయరాం నాయక్, సూర్యనారాయణ, విజయ్, రామాంజనేయులు, ఆదెన్న, చిదంబరప్ప, రమణయ్య, మసూద్ వలి, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని నిహార్ ను అక్షింతలు వేసి ఆశీర్వదించి,

## శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ప్రభుత్వ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ, ఏప్రిల్ 28 ( జనం రిపోర్టర్ ) : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు స్వగృహమునందు సోమవారం నాడు వారి కుమారుడు నూతన వరుడు దేవినేని నిహార్ ను కుటుంబ సభ్యులు మరియు రాష్ట్ర మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మరియు పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర తో కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

## ప్రధానమంత్రి సభకు

## నిజాంపట్నం మండలం నుండి ఏడు బస్సులు సిద్ధం



నిజాంపట్నం ,(జనం రిపోర్టర్) :గౌరవనీయులు భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ఈనెల 2వ తారీఖున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతి పర్యటన సందర్భంగా విచ్చేయుచున్నారు అందుకుగాను నిజాంపట్నం మండలం కు 7 బస్సులు కేటాయించారు, ప్రతి బస్సులో గ్రామ ప్రజలు మరియు డ్వాక్రా సంఘ మహిళలు మొత్తం 50 మందిని ఎక్కించవలసిందిగా చర్యలు తీసుకోవలసినదిగా మరియు బస్సులో వచ్చు ప్రజలకు త్రాగునీరు అల్పాహారం మరియు భోజన వసతులు ఏర్పాట్లు చేయవలసినదిగా ఎంపీడీవో నాగలక్ష్మి ఆదేశాలు జారీ చేశారు ప్రతి బస్సుకి ఇన్చార్జిలను, మహిళా పోలీసులను నియమించడం అయినది. పంచాయతీ కార్యదర్శులు అందరూ మీ గ్రామ పంచాయతీలకు క్లస్టర్ ఇన్చార్జులుగా వ్యవహరించవలసినదిగా అమరావతికి వెళ్లే గ్రామ ప్రజలకు ఉదయం అల్పాహారం మరియు వాటర్ లీటర్ బాటిల్ ఇచ్చి మీ గ్రామం నుండి బస్సులు బయలుదేరునట్లు చర్యలు తీసుకోవాలని, %ాతీంశ్రీ% ప్యాకెట్లు మరియు సంబంధిత మందులతో ప్రతి బస్సులో ఉండవలెను, బస్సు ఇంచార్జిలుగా నియమించబడిన సిబ్బంది అందరూ బస్సు బయలుదేరినప్పటి నుండి తిరిగి వారి గ్రామాలకు సురక్షితముగా వచ్చు వరకు బాధ్యత వహించవలెను అని ఎంపిడిఓ శ్రీమతి నాగలక్ష్మలి ఆదేశాలు జారీ చేశారు

## ప్రతి కార్యకర్తకు అండగా

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుంది.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్28: (జనం రిపోర్టర్) :కష్టకాలంలో పార్టీ అండగా నిలిచిన వారికి రానున్న జగనన్న 2.0 లో ప్రాధాన్యత ఉంటుంది.- డాక్టర్ మొండితోక జగన్మోహనరావు. నందిగామ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్ అధ్యక్షతన జరిగిన నాయకుల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా



ఉంటుందని, కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు రానున్న జగనన్న 2.0 పాలనలో న్యాయం జరుగుతుందని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా పట్టణ మండల కమిటీలు నిర్మాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు నందిగామ పట్టణ కమిటీ ఏర్పాటు కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పార్టీ నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం అయ్యి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను జనాల్లో తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో నందిగామ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాళ్వా చేలల్లో లాగని ముంపు నీరు.



మొగల్తూరు,(జనం రిపోర్టర్) :మండలంలో ధాన్యాగారంగా పేరొందిన రామన్నపాలెం అడవిపల్ర దాళ్వా వరి చేలల్లో ముంపునీరు లాగక సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అష్టకష్టాలు పడి దాళ్వా సాగు చేసిన రైతులకు పంట చేతికి అందివచ్చే సమయంలో ఈచేలల్లోని ముంపునీరు లాగే దర్భరేవు డ్రెయిన్ ఆటుపోటుల ప్రభావంతో డ్రెయిన్ నీరంతా చేలల్లోకి రావడంతో పండిన చేలు నీటిలో వాలి మునిగిపోతున్నాయి. మరికొద్ది రోజుల్లో కోతలు కోయించడానికి ముం పు నీటి ప్రభావంతో కూలీలు కూడా దొరకని పరిస్థితి ఉండటంతో ఆయకట్టు రైతులు యాతం పాండురంగారావు, పులపర్తి చంటి, శివ, ఏసమ్మ, బొలిశెట్టి ఏసు, యాళ్ళ బాబూరావు, యాతం వంటి తదితర రైతులు చేలల్లో ముం పునీటి సమస్య పరిష్కారానికి సామూహికంగా 4ప్రణాళిక రూపొందించుకున్నారు. ఎకరాకు రూ.1000లు డీజిల్ కు ఇంజన్లు అద్దె రైతులు భరించే విధంగా నిధులు రైతులు వ్యక్తిగతంగా నిధులు సమీకరించుకుని సోమవారం ఇంజన్ల సహాయంతో నీటిని బయటకు తోడిస్తున్నారు. దాళ్వా చేలల్లో ముంపునీటి సమస్యకు ప్రభుత్వం స్పందించకపోవడం తో తామే పంట దక్కించుకుందామని వ్యక్తిగతంగా నిధులు వెచ్చించి ముంపునీటిని బయటకు తోడుతున్నట్లు రైతులు వివరించారు.

## ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయండి



రేపల్లె (జనం రిపోర్టర్) :నవ్యాంధ్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర ఖాది విలేజ్ కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ పరిశీలకులు కేకే చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం కూటమి పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రధాని మోదీ సభను జయప్రదం చేసేందుకు తరలిరావాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి పాలన కాలంలో అమరావతి నిర్మాణాలను ఆపివేసి మూడు రాజధానులు అంటూ ప్రజలను తప్పుదారి పట్టించారని విమర్శించారు. అమరావతి పై విషం చిమ్ముతూ మూడు రాజధానులు ముద్దు అన్న పార్టీని ప్రజలు మట్టికరించారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి రాజధాని నూతన రూపు రేఖలు సంతరించుకోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కోట్ల రూపాయల నిధులు రాజధాని నిర్మాణానికి వరదల వెల్లువెత్తాయని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవ వేడుకకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ప్రజలు ఘన స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థయి నుండి గ్రామస్థాయి వరకు ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ శ్రేణులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి ప్రధాని భారీ బహిరంగ సభకు జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షులు రామారావు, జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి సిపిఎం డిమాండ్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు అజయ్ ఎస్ రాజు డిమాండ్ చేశారు.అమరచింత మున్సిపాలిటీలోని 10 వార్డులలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టడం శుభపరిణామం అయినప్పటికీ ఇదివరకే అప్పులు చేసి బేస్మెంట్ వేసుకున్నటువంటి లబ్ధిదారులకు ఇప్పుడు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావని కమిషనర్ చెప్పడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం నియమ నిబంధనలు సవరించాలని బేస్మెంట్ వేసుకున్న లబ్ధిదారులకు కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ సిబ్బంది నాలుగు, ఐదు వార్డులలో సర్వే చేయడానికి రాగా సిపిఎం నాయకులు కమిషనర్ కు ఈ సమస్యలను విన్నవించడం జరిగింది. గత 15 సంవత్సరాలుగా ఇండ్లు రాకపోవడంతో ప్రజల్లో ఇండ్లపై ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నరని ప్రస్తుతమైన ఏటువంటి పైరవీలకు రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వార్డుకు 10 ఇండ్లే ఎంపిక చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. కనీసం ప్రతివార్డుకు 30 మంది లబ్ధిదారుల చొప్పున ఎంపిక చేయాలని కోరారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏ వార్డుకు ఎన్ని ఇండ్లు మంజూరైన వీ అనే దానిపై దాని పై స్పష్టత లేకపోవడంతో గందరగోళం నెలకు కొన్నదని విమర్శించారు. కనీసం నియోజకవర్గానికి 7000 మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి దృష్టికి మంత్రులు ఎమ్మెల్యేలు ఒత్తిడి తీసుకొచ్చి ఇందిరమ్మ ఇండ్ల కోటాను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బుచ్చన్న రవికుమార్ ఎస్ డి షేము ఎస్సీ అరుణ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పరికరాలు, సిబ్బంది మంజూరు కోరిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



గుంటూరు (జనం రిపోర్టర్) :గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ , గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా, రాష్ట్రంలోని ఇతర ఆసుపత్రుల్లో వినియోగంలో లేని వైద్య పరికరాలను గుంటూరు ఆసుపత్రికి తరలించి సేవల వినియోగాన్ని మెరుగుపర్చాలని కోరారు. అంతేకాకుండా, ఆసుపత్రిలో రోగులకు వేగవంతమైన సేవలందించేందుకు కనీసం 50 మంది క్లాస్-4 సిబ్బందిని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతిరోజూ వేలాది మంది రోగులకు సేవలందిస్తున్న గుంటూరు లో మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యవసరమని, ఈ చర్యలు తీసుకుంటే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు



గుంటూరు (జనం రిపోర్టర్) : రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వారు ఆపరేషన్ థియేటర్ లెనిన్ గౌనులని వితరణ చేసారు.శ్రీమతి రత్నకుమారి 50,000? విలువ చేసే ఈ స్క్రబ్ దుస్తులను ప్రసూతి విభాగం లోని ఆపరేషన్ థియేటర్ కి అందచేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ నుండి శ్రీమతి రత్నకుమారి మాట్లాడుతూ ఈ స్క్రబ్ దుస్తులు జి జి హెచ్ గుంటూరు కి దానం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. డాక్టర్. ఎస్ .ఎస్. వి. రమణ మరియు వైద్య బృందం చేస్తున్న సేవలకు శుభాకాంక్షల చెప్పారు. జయంతి ప్రొఫెసర్ . సుభాషిణి నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1 కిరణ్మయి మరియు సిబ్బంది పాల్గొన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా, రాష్ట్రంలోని ఇతర ఆసుపత్రుల్లో వినియోగంలో లేని వైద్య పరికరాలను గుంటూరు ఆసుపత్రికి తరలించి సేవల వినియోగాన్ని మెరుగుపర్చాలని కోరారు. అంతేకాకుండా, ఆసుపత్రిలో రోగులకు వేగవంతమైన సేవలందించేందుకు కనీసం 50 మంది క్లాస్-4 సిబ్బందిని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతిరోజూ వేలాది మంది రోగులకు సేవలందిస్తున్న గుంటూరు లో మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యవసరమని, ఈ చర్యలు తీసుకుంటే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి భాష్యం పేరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయూత.



గుంటూరు(జనం రిపోర్టర్) :గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి భాష్యం రామకృష్ణ శ్రీమతి భాష్యం పేరమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా రెండు లక్షల విలువ చేసే ఎయిర్ కండీషనర్ లు అందజేత నూతనంగా నిర్మిస్తున్న స్టెప్ డౌన్ ఐసీయూ కి వితరణ చేసారు. ప్రజలకు ముఖ్యం గా ప్రభుత్వ ఆసుపత్రి లాంటి సంస్థకి అందించడం చాలా సంతోషం గా ఉందని చెప్పారు.సూపరింటెండెంట్ డాక్టర్. ఎస్. ఎస్ .వి. రమణ అడగగానే లేదు అనకుండా ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు కి విత్తరణ చేయడం వారి యొక్క గొప్పమనసుకు నిదర్శనం అంటూ.శ్రీమతి భాష్యం పేరమ్మ చారిటబుల్ ట్రస్టు కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్లు సూపరింటెండెంట్ కార్యాలయం జి .జి . హెచ్ .గుంటూరు

# పెద్దముల్ మండల కేంద్రంలో మరియు వికారాబాద్ నియోజకవర్గంలోని కోట్ పల్లి, ధారూర్ మండల కేంద్రాలలో నిర్వహించిన

### భూ భారతి- ఓ ఆర్ ఆర్ చట్టంపై అవగాహన సదస్సు లలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులుగడ్డం ప్రసాద్ కుమార్శాసనమండలి ఛీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:కోటపల్లి (జనం రిపోర్టర్) :తాండూరు శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, రైతులు, గ్రామస్తులు.ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూరాష్ట్రాన్ని పదేళ్ళు పాలించి అప్పుల పాలు చేసిన వ్యక్తి నిన్న బహిరంగ సభలో దబాయిస్తున్నడు. వాళ్ళ మాటలను ప్రజలను నమ్మరు.పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలన చేసిన వారు నిన్న అబద్ధాలు, అసత్యాలు మాట్లాడారు. నిజాలు మాట్లాడలేదు. వారి పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు రాష్ట్రాన్ని దోచుకున్నారు. వాళ్ళు చేసిన అప్పులకు ఇప్పటి ప్రభుత్వం నెలకు 6,500 కోట్లు మిత్తిలకే చెల్లిస్తున్నది.ఆ అప్పులు లేకపోతే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసేవాళ్ళం. కేసీఆర్ చేసిన అప్పులు తీరి ఆర్థిక పరిస్థితులు మెరుగు కాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తాం.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. రాజ్యాంగం ద్వారా ఈ





దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పుట్టిన రోజు నాడే భూ భారతి అమలులోకి రావడం నిజంగా విశేషం. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి తో రైతులకు, ప్రజలకు అన్యాయాన్ని జరుగుతున్నదని నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరసనలు తెలియజేశాం. అప్పటి పిసిసి అధ్యక్షుడు, ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ధరణికి వ్యతిరేకంగా



వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేశాం. గత ప్రభుత్వంలో నలుగురు కుటుంబ సభ్యులు కూర్చుని ధరణిని తయారు చేశారు. ధరణితో లాభం జరిగింది వారికే తప్ప రైతులకు, ప్రజలకు కాదు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి ద్వారా వచ్చిన సమస్యలతో రైతులు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరిగే వాళ్ళు.ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ప్రజలకు అనుకూలమైన చట్టం.ఇది అందరికీ అర్థమయ్యే విధంగా చాలా సులువుగా ఉంటుంది. ఈ చట్టం తో భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవు. ఇది సామాన్య ప్రజల కోసం తీసుకువచ్చిన చట్టం. భూ భారతితో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి.భూ భారతి అమలుతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుంది. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుంది. భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయి. ధరణితో రైతుల గుండెల్లో రైళ్ళు పరిగెడితే భూ భారతితో రైతుల గుండెల మీద చేయి వేసుకుని హాయిగా నిద్రపోవచ్చు. అమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుంది. భూ భారతి తో మీ భూములకు 100 శాతం భద్రత ఉంటుంది. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయి. మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదు. భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయి. సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా సరళంగా డిజైన్ చేశారు. రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారు. మీకు ఇంకా అనుమానాలు ఉంటే రెవెన్యూ అధికారులను కలవండి.భూ భారతి చట్టాన్ని తెచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, ఈ పోర్టల్ రూపకల్పనలో పాలు పంచుకున్న అధికారులకు రాష్ట్ర రైతుల తరుపున నా ధన్యవాదాలు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. రైతుల సమస్యల పరిష్కారానికి రైతు కమీషన్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. దేశ చరిత్రలో మొదటి సారిగా 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసింది. కరంటు మోటార్లకు ఉచిత విద్యుత్తు సరఫరా అవుతుంది. సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నారు. దురదృష్టవశాత్తు చనిపోయిన రైతులకు రైతు బీమా 5 లక్షల రూపాయల పరిహారం ఆ కుటుంబానికి అందిస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో అనేక వాగ్ధానాలు చేశాం. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరంటు, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ అందుతున్నాయి.వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల బాగు కోరుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వానికి రైతన్నలు అండగా ఉండాలని కోరుకుంటూ అందరికీ ధన్యవాదాలు.

## గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పీలా శ్రీనివాస రావు గారికి శుభాకాంక్షలు తెలిపిన అనకాపల్లి ఎం.పీ







(జనం రిపోర్టర్) :గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్ గా కూటమి అభ్యర్థి పీలా శ్రీనివాసరావు గారు నేడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఇటువంటి చారిత్రాత్మకమైన మార్పుకు దోహదపడిన కార్పొరేటర్లు అందరికీ మరొకసారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పీల శ్రీనివాసరావు గారు విశాఖ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషిస్తారని వినూత్నమైన కార్యక్రమాలతో దేశంలోనే అత్యుత్తమ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విశాఖపట్నంకు మంచి రోజులు మొదలయ్యాయి అని మరోసారి గుర్తు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ గారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి సారధ్యంలో విశాఖ నగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు.మేయర్ పీలా శ్రీనివాసరావు గారి నాయకత్వంలో విశాఖపట్నం మరింత ఉన్నతంగా అభివృద్ధి చెందాలని వైసీపీ పాలనలో గాడితప్పిన అభివృద్ధిని పట్టాలెక్కించాలని ఆకాంక్షించారు. అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయం,పూడిమడక రోడ్, అనకాపల్లి.

## : వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ఈరోజు వికారాబాద్ పట్టణంలోని ఉమెన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో ఎస్పీ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, శుభ్రత, భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారంఅనంతరం స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించి, నిర్వహణలో మెరుగుదల కోసం అవసరమైన సూచనలు అందించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను గమనించి, వేగవంతమైన పరిష్కారం అందించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, మహిళల భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఉమెన్ పోలీస్ స్టేషన్ ను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి బాధితులకు న్యాయం కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎస్పీ స్టేషన్ సిబ్బందితో సమావేశమై, డ్యూటీ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజలతో స్నేహం గా వ్యవహరించి, మహిళల సంబంధిత సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో విచారించి, నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమం లో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివ చంద్ర డబ్ల్యూ ఎస్ ఐ రాణి,స్రవంతి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి 7వ. సమావేశం విజయవంతం....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 29. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి 7వ. సమావేశం విజయవంతం73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌కు తుది నిర్ణయం తీసుకున్నారు.సభ అనంతరం నూతనంగా నియమితులైన లేబర్ ప్రిన్సిపల్ సెక్రటరీ డానా కిషోర్ ని, బోర్డు సభ్యులతో కలిసి కలుసుకున్న కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ , రాష్ట్రంలో కనీస వేతనాల అమలును త్వరితగతిన పూర్తి చేయాలని అభ్యర్థించారు.తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా బోర్డు 7వ. సమావేశం,ఆదివారం బోర్డు చైర్మన్ కార్యాలయం, కార్మిక శాఖ భవనంలో బి. జనక్ ప్రసాద్ అధ్యక్షతన




నిర్వహించబడింది. సమావేశంలో బోర్డు సభ్యులు విశేషంగా పాల్గొని పలు కీలక అంశాలపై చర్చ జరిపారు.సభకు హాజరైన సభ్యులు... బి. జనక్ ప్రసాద్ ఛైర్మన్, కార్యదర్శి శ్యాం సుందర్ జాజు ఎస్. నర్సింహారెడ్డి సభ్యుడు, యర్రం పిచ్చి రెడ్డి సభ్యుడు, ఎమ్.డి. యూసుఫ్ సభ్యుడు,కె. శ్రీనివాస్ రెడ్డి సభ్యుడు, నాథెట్ల రాజు ముదిరాజ్ సభ్యుడు, ప్రొఫెసర్ వాసంతి సభ్యురాలు.సభలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలు... సమావేశంలో ప్రధానంగా 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌కు సంబంధించిన నిర్ణయాలను తీసుకున్నారు, బోర్డు ఆమోదించింది. ఈ నిర్ణయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా అధికారికంగా ప్రకటించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని బోర్డు తీర్మానించింది. అనంతరం నూతనంగా నియమితులైన లేబర్ ప్రిన్సిపల్ సెక్రటరీ డానా కిషోర్ ని ఘణంగా సన్మానించారు.

## : వైద్య విధానాల గూర్చి వివరణ

## పెహల్గాం దాడిలో మృతి చెందిన వారి కోసం నిరసన ర్యాలీ



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్) :,బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లా ఏలేశ్వరం సాయి శుభ రెసిడెన్సి లో సర్వసభ్య సమావేశం ఎం.ఎల్.ఎన్. జనార్ధన్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంనందు జి. వి. ఎస్. హాస్పిటల్ డాక్టర్ రాంగోపాల్ తేజ ఎండి డి.యమ్.(గ్యాస్ట్రో) గాలి బ్లేడర్లోఏర్పడినరాళ్లకు చేసే అత్యాధునిక చికత్స గూర్చి వివరించారు డాక్టర్ ఎ. శ్యాంసుందర్ ఎం.ఎస్. ఎం. సి. హెచ్. (న్యూరో)నరాల వ్యాధుల చికిత్స గూర్చి వివ రించారు అనంతరం పెహల్గాం లోజరిగిన ఉగ్రవాదులు చేతిలో అసువులు బాసిన భారతీయుల ఆత్మశాంతికి రెండు నిముషాలు మౌనం పాటించి నిరసన ర్యాలీ జరిపారు ఈ ర్యాలీ లో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వి.వి కృష్ణారావు, ఆర్. శ్యాం కుమార్, సిరికి శ్రీను, వై.ఎన్. మూర్తి, ఎస్ మురళి, పి లక్ష్మణ చార్యులు,బి.నరసింహమూర్తి, పి.అప్పారావు,ఎ.తమ్మారావు, జె. సతీష్, కె.శ్రీను, నాగేశ్వరరావు, సుమారు 70 మంది గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను ఆపాలి...!!

### తక్షణమే మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతియుత చర్చలు జరిపాలి.....

### సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ నిరసన ధర్నా.....




రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 29. ఆదివాసుల అనసం రాజ్యాంగ విరుద్ధమని,కర్రె గుట్ట ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఏకపక్ష దాడులను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు నిర్వహించాలని సీ పీ ఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా,"పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన ధర్నా"చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ. మాట్లాడుతూ..చత్తీస్ ఘడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట యుద్ధ క్షేత్రాన్ని మరిపిస్తుందని ఆయన అన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ ఆయన అన్నారు. వేలాది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసుకుని ఏకపక్ష దాడుల్ని కొనసాగించడం వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.అడవి సంపద, ప్రకృతి ఖనిజ సంపద కార్పొరేట్ ఆధిపతులు అంబానీ, ఆదానీలకు అప్పచెప్పే కుట్రలో భాగంగానే ఆదివాసి ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు.కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహారించడం సరికాదని, శాంతియుత వాతావరణ కోసం ప్రభుత్వం చొరవ చూపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఐ రాజేశం, కొల్లూరి మల్లేష్ , మేరుగు చంద్రయ్య, కాదాసి లింగమూర్తి, గుండేటి మల్లేశం, పైడిపల్లి రమేష్, బి బుచ్చయ్య, బాలకృష్ణ, బాబు, రాయమల్లు, ఎస్ ప్రసాద్, పెరిక మొండయ్య, ఆర్ మల్లయ్య, నారాయణ, వసంత్, గుండు రాజయ్య,, బి ఆనంద్, సమ్మెట తిరుపతి, ఎస్ లలిత, రాజేశ్వరి. కోడిపుంజుల పోచయ్య, సాగర్, సమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ధరణి రైతుల నుండి భూమిని దూరం చేస్తే భూభారతి భూమికి రైతులను దగ్గర చేసింది




మక్తల్(జనం రిపోర్టర్) : ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిరైతులకు సునాయసంగా అర్థమై భూ సమస్యలు లేకుండా నిర్భయంగా ఉంచగలిగేదే భూ భారతి చట్టం అని మక్తల్ శాసన సభ్యులు డాక్టర్,వాకిటి శ్రీహరి, స్పష్టం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం చేశారు. సోమవారం, అమరచింత మండలంలోని నాగర్ కద్మూర్ , ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామ రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 (ఆర్. ఒ.ఆర్ యాక్ట్) అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ టిపిసిసి చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రైతుకు భూమికి ఉన్న బంధాన్ని ప్రపంచంలో ఎవరు విడదీయలేరని అన్నారు. ఒక చిన్న వ్యాపారి తన వ్యాపారంలో నష్టం వస్తే ఒకటికి రెండు సార్లు చూసి వ్యాపారం మూసేస్తాడు. కానీ రైతుకు తన భూమిలో పంట వేసినప్పుడు ఎన్నిసార్లు నష్టం వచ్చిన తన భూతల్లి ఎప్పటికైనా మేలు చేస్తుందని మళ్ళీ మళ్ళీ వ్యవసాయం చేస్తాడని కొనియాడారు. ఇంతటి అనుబంధం ఉన్న భూమి తనకు ఎన్ని ఎకరాలు ఉన్నవి వాటి ఆధారం చూపే పట్టా పాస్ పుస్తకం చూసుకొని ధైర్యంగా ఉంటాడన్నారు. ఒకప్పుడు పటేల్ పట్వారీ జమానాలో రైతులకు అన్యాయం జరుగుతుందని భావించిన అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు రైతులకు తోక బుక్కు స్థానంలో పట్టా పాసు పుస్తకాలు ఇచ్చి రైతులకు భరోసా ఇచ్చాడన్నారు. ఆ తర్వాత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో పట్టాదారు పాసు పుస్తకంతో పాటు టైటిల్ బుక్ ఇచ్చి భూమి పైన బ్యాంకు రుణాలు పొందే విధంగా చేశారని గుర్తు చేశారు.2020 లో



తెచ్చిన ధరణి చట్టం రైతులను గందరగోళానికి గురి చేసి అనేక సమస్యలకు కారణమయ్యిందని ఆరోపించారు. ధరణి పాసు పుస్తకంలో ఖాస్తు కాలాన్ని తొలగించారన్నారు. వాళ్ళు అనుకున్న భూమిని బి. కేటగిరీలో పెట్టీ రైతులకు అనేక ఇబ్బందులకు గురిచేశారన్నారు. ధరణి పాసు పుస్తకంలో పేరులో చిన్న తప్పు పడిన, లేదా భూమి విస్తీర్ణంలో తేడా అయిన తహశీల్దారుకు దరఖాస్తు చేస్తే వారి చేతిలో ఏమి ఉండేది కాదు. రైతులు కలెక్టర్ కార్యాలయం చుట్టూ సంవత్సరాల తరబడి తిరిగేదన్నారు. అధికారులు తప్పు చేసిన కోర్టు చుట్టూ తిరిగే దుస్థితి ఉండేదన్నారు. రైతుల సమస్యలను తెలుసుకున్న అప్పటి పి.సి.సి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి ధరణి లోపాలను సరిదిద్దేందుకు 14 నెలలు మేధావులు, కలెక్టర్లతో చర్చించి రైతులకు సులువుగా తన భూమి వివరాలు తెలుసుకునే విధంగా తీసుకువచ్చిందే భూ భారతి చట్టమని వివరించారు. రైతుల పేర్లు తప్పు పడినా, విస్తీర్ణంలో తేడా ఉన్నా తహసిల్దార్ దగ్గరే సరి చేయించుకునే అవకాశం భూ భారతిలో కల్పించిందన్నారు. రైతులకు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ , ప్రజా ప్రతినిధులు స్వయంగా ప్రతి మండలానికి తిరిగి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రైతులు ఎవరి పై ఆధార పడకుండా, ఎవరి నుండి మోసపోకుండా ఉండాలంటే భూ భారతి చట్టం పై క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువకులు సైతం భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ %శ్రీ%మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ఏ చట్టం తీసుకువచ్చిన చట్టం పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంటుందని అందుకే కొత్తగా వచ్చిన భూ భారతి ఆర్. ఒ.ఆర్. చట్టం పై మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి వ్యక్తికి భూమితో సంబంధం ఉంటుందని ఏదో ఒక సమయంలో అవసరం వస్తుందన్నారు. అంత ముఖ్యమైన భూమి, భూ చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని సూచించారు. సమస్యలు వచ్చి న్యాయ వ్యవస్థకు వెళ్ళాక చట్టంలో ఉన్న అంశం నాకు తెలియదు అనిచెప్పడానికి వీలు లేదన్నారు.ఇంతకు ముందు ఉన్న ధరణి చట్టంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మేధావులతో చర్చించి పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసే ముందు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నాలుగు దిక్కుల హద్దులు నిర్ణయించుకొని పట్టా పాస్ పుస్తకంలో భూమి వివరాలతో పాటు పటం ముద్రించడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదన్నారు. రిజిస్ట్రేషన్ లో లేదా మ్యుటేషన్, సక్సెషన్ సమయంలో తప్పు జరిగిందని భావిస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆర్డీఓ స్థాయిలో కూడా తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. పాస్ పుస్తకం తో పాటు ప్రతి భూకమతానికి ఒక భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఉద్దేశ్యపూర్వకంగా ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి రిజిస్ట్రేషన్ లేదా మ్యుటేషన్ చేయించుకున్న లేదా అధికారులు తప్పు చేసిన అప్పీల్ చేసుకుంటే తప్పు చేసిన వారికి నోటీస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేసే అవకాశం భూ భారతి చట్టంలో అవకాశం ఉందన్నారు.ఇతరుల భూ రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిపై తో వివరాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి తండ్రి చనిపోతే ఇద్దరు స్లాట్ బుక్ చేసుకొని ఇద్దరమే హక్కుదారులమి అన్యాయంగా మ్యుటేషన్ చేయించుకుంటే ఇంతకు ముందు చట్టంలో తప్పు సరిదిద్దుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. భూ భారతి చట్టంలో నోటీస్ ఇచ్చి సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు.పెండింగ్ లో ఉన్న సాదా బైనామా కేసులను సైతం ఆర్డీఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించిందన్నారు. అందుకే భూ భారతి చట్టం పై ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టం గురించి ఆర్డీఓ సుబ్రమణ్యం ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమరచింత, ఆత్మకూరు తహసిల్దార్ రవికుమార్,చాంద్ పాషా, వ్యవసాయ అధికారి అరవింద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూర్, అమరచింత, మండల అధ్యక్షులు పరమేష్ కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ నల్గొండ శ్రీనివాసులు మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా మాజీ మక్తల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసీరాజ్ యాదవ్ అమరచింత కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసిలు తిరుమలేష్ మహంకాళి విష్ణు రాకేష్ గౌడ్ నాగలకడుమూరు గ్రామ అధ్యక్షులు జగన్ రెడ్డి తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పొన్నూరు రూరల్ ఎస్సై పై ఎస్పీకి ఫిర్యాదు..


మహారాజశ్రీ గుంటూరు జిల్లా S.P గారి దివ్యసముఖమునకు
గుంటూరు జిల్లా పొన్నూరు మండలం,కొండమూది
గ్రామ కాపురస్తుడు మేకల ప్రసాదరావు గారి కుమారుడు
మేకల సురేంద్రబాబు (sc-మాల,వయస్సు 39 సంIIలు)
అయ్యా
నేను 10వ తరగతి వరకు చదివి పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాను.నేను మా గ్రామమైన కొండమూదిలో 5 వ వార్డు మెంబర్ గా వున్నాను. మా గ్రామానికి చెందిన మంచినీళ్ల చెరువును పంచాయతీ వారు చేపల పాటపెట్టి గత డిసెంబర్ 2024 వ నెలలో నీళ్లను ఎండగట్టినారు. అప్పటినుండి మా గ్రామానికి మంచి నీళ్ల కొరత ఏర్పడినది. నేను ఒక వార్డు మెంబరుగా మా సర్పంచిని అనేక సార్లు విన్నవించగా అతను చూస్తాను చేస్తాను అని కాలయాపన చేస్తుండగా నేను జరిగిన విషయంపై పంచాయితీ DLPO ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినాను.
ఈ విషయంపై విచారణ నిమిత్తం 19-04-2025 న DLPO తెనాలి వారు వచ్చి విచారణ



పొన్నూరు ఏప్రిల్ 28 జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా కొండమూది గ్రామంలో గత ఏడాది డిసెంబరు నుండి గ్రామం లో మంచినీరు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన మేకల సురేంద్రబాబు ఈనెల 19వ తేదీన ఎస్సై కాలనీ ప్రజల తరఫున మంచినీరు విషయమై గ్రామ కార్యదర్శి శాంత కుమారి కి ఫిర్యాదు చేశాడు.సదరు స్పందించిన కార్యదర్శి శాంత కుమారి జిల్లా ఉన్నతాధికారులకు విషయం తెలపగా స్పందించిన డిఎల్పిఓ గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో సమస్యనుఅడిగి తెలుసుకుంటుండగా గ్రామానికి చెందిన కర్రెడ్ల వాసు,కోరుకొండ రామకృష్ణ మేకల సురేంద్రబాబు పై ముక్కుమ్మడిగా దాడి చేసి నానా దుర్భాషలాడీ ఫిర్యాదు చేసే మొనగాడివా అంటూ అధికారుల ముందు దాడి చేశారు. గాయాలు పాలైన మేకల సురేంద్రబాబు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్ళగా ఎస్సై కిరణ్ బాబు ఏకపక్షంగా సురేంద్రబాబు నే దుర్భాషలాడి బెదిరింపులకు దిగి నువ్వే వారిపై దాడి చేశావురా.. అని సెల్ఫోన్ లాక్కొని స్టేషన్లో సాయంత్రం వరకు నిర్భందించాడు. అనంతరం ఎస్సై కిరణ్ బాబు విరుపక్షాలకు రాజీ కుదిర్చి ఇంటికి వెళ్లి పొమ్మన్నాడు. మూడవరోజు మేకల సురేంద్రబాబు పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు సమాచారం అందించారు. తీవ్ర మనస్థాప%శీ% చెందిన మేకల సురేంద్రబాబు సోమవారం జిల్లా ఎస్పీ గ్రీవెన్స్కు వెళ్లి రూరల్ ఎస్సై కిరణ బాబు పై ఫిర్యాదు చేశాడు. నాపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా అకారణంగా దళితుడైన నాపై కేసు నమోదు చేయటం దారుణమని ఫిర్యాదులో పేర్కొన్నాడు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో జరిగిన విషయాన్ని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశానని జిల్లా అధికారులు న్యాయం చేస్తారని మేకల సురేంద్రబాబు పొన్నూరు మీడియాకు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### ఇద్దరికీ తీవ్ర గాయాలు, ముగ్గురికి స్వల్ప గాయాలు

### శోకసంద్రంలో కుటుంబ సభ్యులు







నందలూరు,(జనం రిపోర్టర్) :కడప - చెన్నై జాతీయ రహదారి అనంతరాజుపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నందలూరు మండలం అరవపల్లి జిల్లా పరిషత్ క్రీడా మైదానం సమీపంలో నివాసం ఉంటున్న ఒకే కుటుంబం లోని ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే సోమవారం అరవపల్లి కి చెందిన వారు వారి సొంత ఆటోలో తిరుపతికి వెళుతుండగా అనంతరాజుపేట గుండాలేరు వద్ద ఎదురుగా వస్తున్న లారీ



ఢీకొనడంతో పఠాన్ జహారాభి (60) పఠాన్ సుహేల్ ఖాన్ (15) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు, ముగ్గురికి స్వల్ప గాయాలు కావడంతో వారిని ఆంబులెన్స్ లో రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు. ప్రమాద సంగతి తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బసంత్ నగర్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో ఉన్న ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన మనాలి ఠాకూర్....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 29. పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో ఉన్న ఐకెపి కేంద్రాన్ని సోమవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి మనాలి ఠాకూర్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు ఐకెపి కేంద్రంలోని కార్యకలాపాలలో నిమగ్నమైన రైతులతో పాటు, హమాలీ కూలీలతో ఆత్మీయంగా మాట్లాడారు.



వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ పంటలు మార్కెట్‌కు చేరే ప్రక్రియలో ఎదురయ్యే సవాళ్ళను వివరించగా, కూలీలు తమ జీవన విధానానికి సంబంధించి ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు.మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, "రైతుల పక్షాన నిలబడటం మా బాధ్యత. వారి అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం రాజ్ ఠాకూర్ స్వయంగా ప్రభుత్వ అధికారులతో చర్చిస్తారు," అని హామీ ఇచ్చారు. కూలీల హక్కులు, మౌలిక వసతుల విషయంలో సత్వర పరిష్కారాలకు కృషి చేస్తారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఖానసుల సమస్యలను పరిష్కరించుకుందాం.



మొగల్తూరు, ఏప్రిల్2 8 : జనం రిపోర్టర్: వివిద ఆలయాల్లో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీవైఖానస సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఐఖ్యంగా పరిష్కరించుకుందామని ఆసంఘ సభ్యులు తీర్మానించారు. సోమవారం నరసాపురం తాలూకా శ్రీవైఖానస సంఘ సమావేశంను స్థానిక రాజగోపాలస్వామి ఆలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు అభివృద్ధికి కొన్ని తీర్మానాలు చేశారు. ముందుగా పహల్గాంలో ఉగ్రవాదదాడిలో ప్రాణాలు కోల్పోయిన హిందువులం దరికీ మౌనం పాటించి నివాళులర్పించారు. ఈసమావేశానికి గౌరవ అధ్యక్షులు పెద్దింటి కేశవాచార్యులు, సంఘ అధ్యక్షుడు పెద్దింటి వేణుగాపాలచార్యులు, ప్రధాన కార్యదర్శి పెద్దింటి అరుణ్ కుమార్ ఆచార్యులు, ఆగమ సలహదారు ప్రముఖ సిద్దాంతి పెద్దింటి అనీల్ కుమార్, సుదర్శనం లక్ష్మీనర్సింహచార్యులు, వైఖానస యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనం రిపోర్టర్ : ముఖా.....ముఖీ

## కుల మతాలకు అతీతంగా సమస్య ఏదైనా మీకు నేనున్నానంటూ భరోసా ఇస్తూ దళిత కుటుంబంలో పుట్టిన తన కై తాను గా ఒక గుర్తింపు తెచ్చుకొని ఎల్లవేళలా ప్రజల సమస్యలపై పోరాడుతూ సోమ్యురాలు గా పేదలకు అండగా ఉంటున్నటువంటి మల్లవరపు సుధారాణి తో జనం రిపోర్టర్ ప్రతినిధి ముఖాముఖి కార్యక్రమం



**ప్రశ్న: మల్లవరపు సుధారాణి కుటుంబం నేపద్యం మరియు రాజకీయ రంగ ప్రవేశం**

జవాబు: నా పేరు మల్లవరపు సుధారాణి నేను పుట్టి పెరిగింది మొత్తం మంగళగిరి బాప్టిస్ట్ పేట ఏడుగురు అన్నయ్యలు ఒక్క ఆడపిల్ల ను నాకు మ్యారేజ్ అయిన తర్వాత తెలంగాణలో నా భర్త పోలీస్ ఉద్యోగం చేస్తూ ఉండేవాడు ఈనేపద్యంలో అక్కడినుండి మరల నేను పిల్లల చదువు నిమిత్తం పుట్టి పెరిగిన ఊరు మంగళగిరి రావడం జరిగింది

**ప్రశ్న: రాజకీయ జీవితం ఎప్పుడు ప్రారంభమైంది**

జవాబు: నేను పిల్లల చదువుకునే నిమీత్తం మంగళగిరి వచ్చిన తర్వాత 2014 లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో 21వ వార్డ్ కౌన్సిలర్ గా రత్నాల చెరువు నుండి పోటీ చేయడం జరిగింది దాంట్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగింది

**ప్రశ్న: మహిళ దళిత నేతగా ఎదిగినటువంటి మల్లవరపు సుధారాణి దళిత ఉద్యమాలలో దళితులకు చేసిన సహా సహకారాలు**

జవాబు: దళిత నేతలు ఎవరు నా దగ్గరకు వచ్చిన వారు ఎటువంటి మీటింగులు ఏర్పాటు చేసుకున్న ఇతర ఏ కార్యక్రమాలకైనా నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు కూడా అందిస్తూ ఉండేదాన్ని అలాగే నా వంతే కాకుండా ఇతరులనుంచి కూడా సహకారాలు అందించే విధంగా చేసే దాన్ని వారికి అండగా ఉండే విధంగా చూసేదాన్ని

**ప్రశ్న: మంగళగిరి నియోజకవర్గం లో అభ్యర్థులు మార్పులు చేయటం వలనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందా**

జవాబు: పార్టీ గెలవాలి కాబట్టి బలమైన అభ్యర్థిని కావాలి కాబట్టి బీసీ సామాజిక వర్గం నుండి నిలబెడతానికి చేసే ప్రయత్నంలో భాగంగా నిలబెట్టాల్సిన పరిస్థితి వచ్చింది అయితే అక్కడ నారా లోకేష్ చంద్రబాబు నాయుడు కుమారుడు కాబట్టి బలమైన వ్యక్తి కాబట్టి బీసీ సామాజిక వర్గానికి అవకాశం కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది

**ప్రశ్న: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధానంగా కార్యకర్తల సమస్య లేక పార్టీ మార్పులు చేర్పులు చేయటం వల్ల ఓడిపోవటం జరిగిందా**

జవాబు: కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నది నిజమే అయితే జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు చాలా దగ్గరగా తీసుకురావడం జరిగింది సీఎం ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉన్నారు వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ నిరంతరం ప్రజలను కలిసే ప్రయత్నం చేశాడు

**ప్రశ్న: జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత ప్రజల్లోకి రాకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పుడు కూడా ఆయన ప్రజలకు దగ్గరగా అవకపోవటమే ప్రధాన ఓటమికి కారణమా**

జవాబు: ప్రజల్లో వ్యతిరేకత అనేది ఏమీ లేదు కానీ కూటమి అనేది మూడు పార్టీలు కలిసి పోటీ చేశారు కాబట్టి వారిని ప్రజలు ఎందుకో నమ్మరు కాబట్టి ప్రజలు వారికి అవకాశం ఇచ్చారు కాబట్టి వాళ్ళు గెలవడం జరిగింది అయితే ఎవరు ఆలోచన ప్రకారం వాళ్లు ప్రజల్లోకి వెళ్ళటం ప్రయత్నం అయితే చేశారు గతంలో జగన్మోహన్ రెడ్డి చేశారు ప్రస్తుతం ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వం ఉన్నటువంటి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు అదే చేస్తున్నాడు ప్రజలకి అందరూ చెరువుగానే ఉంటారు ప్రజాసేవ చేయడానికి వచ్చారు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు దగ్గరగానే ఉంటారని నేను భావిస్తున్నాను

**ప్రశ్న: జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అనేది తీసుకువచ్చారు దీని ప్రజలు పూర్తిగా వ్యతిరేకించారు అని చెప్పేసి అనుకోవచ్చా**

జవాబు: ప్రజలు గతంలో మూడు రాజధాని ఉన్నప్పుడు కూడా స్వాగతించారు అయితే అప్పుడు జగన్మోహన్ రెడ్డికి మద్దతు ఇచ్చారు ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు కాబట్టి అమరావతి రాజధానిని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పి అనుకోవచ్చు అయితే కూటమి ప్రభుత్వ ఏదైతే ఉందో వారు ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి వారు ఏ నిర్ణయం తీసుకున్న ప్రజలు హర్షించే పరిస్థితి ఉంటుంది మేమైతే సమాజం కోసం మూడు రాజధాని ఉంటే రాష్ట్ర మొత్తం అభివృద్ధి చెందుతానే భావించాను భావించారు



**ప్రశ్న: రాజధాని ప్రాంతంలో అటుపక్క రైతులు గాని ఇటుపక్క దళితులు గాని పోటా పోటీగా ఉద్యమ కార్యచరణలో భాగంగా నిరాహార దీక్షలు వెయ్యి రోజులు పైన చేశారు అయిన కానీ ప్రజలు కూటమికే మద్దతు ఇచ్చారు ఒక పక్కన రైతులు ఒక పక్కన దళితులు గతంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు ఎంపీగా ఉన్నటువంటి నందిగం సురేష్ కూడా దళితులకు మద్దతుగా నిలబడిన దాన్ని పూర్తిగా వ్యతిరేకించారనీ అనుకోవచ్చా**

జవాబు: జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అయితే రాష్ట్రం సంక్షేమంగా ఉంటుందని భావించారు దానికి మేము ఖచ్చితంగా కట్టుబడి ఉంటాము అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన ప్రజల ఇచ్చిన తీర్పును బట్టి మూడు రాజధానులు వ్యతిరేకించారని ఇప్పుడైతే మాట్లాడుతున్నారో కూటమి ప్రభుత్వం వారు అమరావతిని రాజధానిగా మరల పునర్నిర్మాణం చేస్తున్నారు దానికోసం ప్రధానమంత్రిని కూడా పిలిపిస్తున్నారు అయితే గవర్నమెంట్ వారిది కాబట్టి వారు తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తారు అని చెప్పి మేము అనుకుంటున్నాం

**ప్రశ్న: ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం దళితులపైన మరియు ఎవరైతే సోషల్ మీడియా యాక్టివ్గా పనిచేస్తున్నారో వారి పైన గతంలో నారా లోకేష్ రెడ్ బుక్కులో వారి పేర్లు నమోదు చేసి వారిపైన కేసులు నమోదు చేస్తున్నాను అనుకోవచ్చా**

జవాబు: తెలుగు దేశం పార్టీ అయినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అయినా సోషల్ మీడియాలో అసభ్యకర పదాలు పోస్ట్ లు చేయకుండా ఉండాలి ఎవరైనా సమన్వయంతో మంచి పోస్ట్ లు పెట్టాలి తప్ప అసభ్యకరంగా పోస్టులు పెట్టిన ఎవరు చేసిన తప్పే కాబట్టి తప్పు చేసిన వారు ఖచ్చితంగా శిక్ష అనుభవించాలి అలాంటిది విషపూరితంగా ఈ విధంగా కేసు నమోదు చేయడం కేవలం కక్షపూరితంగా వ్యవహరించడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదు గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు టిడిపిలో అనేకమంది అసభ్యకరమైన పోస్టు లు పెట్టినప్పుడు కూడా వారి పైన ఎలాంటి చర్యలు గాని అరెస్టులు గాని కేసులు గాని నమోదు చేయ లేదు కానీ వారు మాత్రం కావాలని ఈ విధంగా దళితులపైన సోషల్ మీడియా వారి పైన కేసులు నమోదు చేస్తే ప్రతీకార చర్యలు కచ్చితంగా ఉంటాయి మా ప్రభుత్వం వస్తే మేము కూడా వారి పైన కచ్చితంగా పోస్టులు పెట్టిన అసభ్యకరంగా మాట్లాడిన వారిపై వాళ్ళందరినీ కూడా తప్పకుండా అరెస్టు చేసే విధంగా మా ప్రభుత్వం కూడా పనిచేస్తుంది అని మేము భావిస్తున్నా

**ప్రశ్న: మల్లవరపు సుధారాణి దళిత నాయకు రాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకు రాలుగా కూటమి ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నారా**

జవాబు: నేను కూటమి ప్రభుత్వాన్ని సమర్థించడం లేదు పార్టీ ఏదైనా ఈ విధమైన కక్షపూరితమైన చర్యలు తీసుకున్నప్పుడు దాన్ని నేను సంపూర్ణంగా వ్యతిరేకిస్తాను అది కూటమి ప్రభుత్వమైన భవిష్యత్తులో తప్పు చేస్తే వారు కూడా అనుభవించాల్సిన పరిస్థితి వస్తుంది ప్రజలకి వాళ్ళు చేసే మంచి పనులు సంక్షేమ పథకాలు అందించాలి కాబట్టి వారికి అందించాలి వాళ్ళు అందించట్లేదు కాబట్టి మేము సమర్థించం లేదు వారు తప్పు ఎవరు చేసినా తప్పు కాబట్టి తప్పు తప్పే సోషల్ మీడియాలో తప్పు చేసిన వారి గురించి మాత్రమే మాట్లాడుతున్నాం వారు అలాంటి తప్పులు చేస్తే భవిష్యత్తులో వారిపై కేసులు తప్పవు

**ప్రశ్న: తప్పని పరిస్థితుల్లో ఈ ప్రశ్న మిమ్మల్ని అడుగుతున్నాను పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి అమ్మ వారి చెల్లెలు షర్మిల పార్టీ కోసం చాలా కష్టపడి ఈరోజు వారి కుటుంబంలో సమస్యలు రాబట్టి పార్టీ నుంచి బయటికి వెళ్లి ప్రధానంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీద ముఖ్యమంత్రిగా చేసినటువంటి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద వారు చేస్తున్నటువంటి ఆరోపణలు మహిళగా మీరే విధంగా స్వాగతిస్తున్నారు దీనిపై మీ అభిప్రాయం**

జవాబు: అవి కుటుంబ సమస్యల్ని మనం పబ్లిక్ చేయకూడదు కదా తల్లిగా కొడుకుగా చెల్లిగా వారి విషయాలపై రాజకీయ చేయటం కరెక్ట్ కాదు దీని రాజకీయంగా వాడుకోవటం కరెక్ట్ కాదు అది వారి పర్సనల్ సమస్య జగన్మోహన్ రెడ్డి వారి చెల్లికేం చేయాలి తల్లికి ఏం చేయాలనే దానిమీద కూతురుకి కొడుక్కి చేయాల్సిన వాళ్లు నిర్ణయం వారు తీసుకుంటారు దానిమీద మనం మనం రాజకీయంగా మాట్లాడాల్సిన అవసరం లేదు రాజకీయంగా పులి మే వారికి వారి విజ్ఞతకే వదిలేస్తున్నా

**ప్రశ్న: రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రి స్థానం ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి ఒక పార్టీ స్థాపించినటువంటి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పైన కూడా వ్యక్తిగతంగా ఆరోపణలు చేశారు మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడు ఎన్ని పెళ్లిళ్లు చేసుకున్నారని ప్రధానమైన వ్యక్తిగత ఆరోపణ చేశారు దీని మీరు మహిళగా మీరు ఏ విధంగా చూస్తున్నారు**

జవాబు: పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిని అరే ఒరే అని చెప్పేసి ఏంట్రా అని చెప్పేసి తొక్కేస్తానని చెప్పేసి రకరకాలుగా మాట్లాడి మాట్లాడారు అలాంటివి మాట్లాడటం అతను కూడా కరెక్ట్ కాదు కదా బయట వ్యక్తులు మాట్లాడితే చూస్తూ ఊరుకోరు కదా చెల్లిని అంటారు తల్లినీ అనుకుంటారు ఈ విషయం జగన్మోహన్ రెడ్డి ఇష్టం. అలాంటిది బయట వ్యక్తులుఈ విధంగా మాట్లాడినప్పుడు వాళ్లు ప్రతి చర్యగా మాట్లాడితే తప్పేముంది దీని మేము తప్పుగా భావించడం లేదు పవన్ కళ్యాణ్ నా కర్మ కాలి మూడు పెళ్లిళ్లు చేసుకున్నాను అన్నాడు అలాగే కాసేపు క్రిస్టియన్ అంటాడు కాసేపు హిందువుని అంటాడు కాసేపు ముస్లింనీ అంటాడు ఆయన ఈ విధంగా మాట్లాడొచ్చా ఆయన మాట్లాడే దాంట్లో స్పష్టత ఉండదు ఆయన ఏది మాట్లాడినా చెల్లుబాటు అవుతుందా మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడంటంలో తప్పేముంది ఆయన చేసుకున్నాడు కాబట్టే మూడు పెళ్లిళ్లు చేసుకున్నానని చెప్పడం తప్పులేదు కదా

**ప్రశ్న: మరి ప్రస్తుతం మంగళగిరిలో నారా లోకేష్ బాబు ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది. అయితే ఇక్కడ అభ్యర్థులు మార్చడం వల్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది మరల రామకృష్ణారెడ్డిని గాని వేమారెడ్డిని గాని వీరిద్దరిలో బలమైన వ్యక్తి ఎవరు వీరిద్దరిలో లోకేష్ పైన నిలబెడితే ప్రధాన పోటీగా ఉంటుంది**

జవాబు: వాస్తవానికి ఇక్కడ ఆర్కే కంటిన్యూ అయితే బాగుండేది. కానీ ఇక్కడ అభ్యర్థులు మార్చడం వల్ల కొంత సమస్య అయితే వచ్చిన మాట వాస్తవం అయితే బలమైన అభ్యర్థి ఉండాలి కాబట్టి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయితే బాగుంటుందని జగన్మోహన్ రెడ్డి నమ్మారు కాబట్టి అభ్యర్థులు మార్చడం జరిగింది అయితే ఈ విధంగా అవటానికి ప్రధాన కారణంగా మేము ఎవరిని నిందించడం లేదు కాబట్టి ఆయన కూటమి అభ్యర్థిగా చంద్రబాబు కుమారుడిగా లోకేష్ గతంలో ఓడిపోయాడు కాబట్టి ప్రజలు ఆయన్ని మల్ల గెలిస్తే బాగుంటుందని ప్రజలు ఓట్లు వేసి లోకేషన్ గెలిపించడం వల్ల ఆయన ఎమ్మెల్యే కాగాలిగాడు మంత్రి కాగలిగాడు అయితే ఇక్కడ మరల బలమైన అభ్యర్థులు ఆర్కే గానీ వేమారెడ్డి గాని ఇద్దరు కూడా బలమైన అభ్యర్థులు వీరిద్దరిలో ఎవరొచ్చిన ఈసారి లోకేషన్ ఓడించడం ఖాయం ఇక్కడ ఎవరు నిలబడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరటం ఖాయం

**ప్రశ్న: మల్లవరపు సుధారాణి డైనమిక్ దళిత లీడర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన పదవులు అందిపుచ్చుకోవాలని ఆమె ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటున్నాం**

జవాబు: నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి జనం రిపోర్టర్ కి ధన్యవాదాలు నా కృతజ్ఞతలు కూడా దళిత మహిళ అయినటువంటి నన్ను ఇక్కడున్నటువంటి రాజకీయాల పైన నాకున్న అవగాహనతోటి ఇక్కడ ఉన్న పరిస్థితుల్ని మీతో పంచుకున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది మరొకసారి నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరిలో భాగస్వామ్యం అవుతూ మీకు కూడా నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను నమస్తే

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com